## గచ్చిబౌలి స్టేడియం వద్ద క్యాబ్ డ్రైవర్ల ఆందోళన..!

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గచ్చిబౌలి స్టేడియం వద్ద 200 మంది ఓలా, ఉబర్ క్యాబ్ డ్రైవర్లు ఆందోళనకు దిగారు. కిలోమీటర్ కి 18 నుండి 20 రూపాయలు చెల్లించేటట్టు ఒప్పందం కుదుర్చుకున్నాయి ఓలా ఉబర్ కంపెనీలు. కానీ ప్రస్తుతం 6 నుంచి 9 రూపాయలు కేటాయిస్తున్నాయి. కంపెనీలు మాకు వచ్చిన చార్జెస్ లో నుండి 30% కమిషన్ తీసుకుంటున్నాయి. ఇంతకుముందు గచ్చిబౌలి నుండి ఎయిర్పోర్ట్ వెళితే 600 రూపాయలు పే చేసే కంపెనీలు.. ప్రస్తుతం 300 నుండి 350 రూపాయలు చెల్లిస్తున్నాయి. దాంతో 30 కిలోమీటర్లకు 350 రూపాయలు సరిపోవటం లేదంటూ ఆందోళన చేస్తున్నారు డ్రైవర్లు. పాత తరహాలోనే కిలోమీటర్ కి 18 నుండి 20 రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్న డ్రైవర్లు.. ఇతర రాష్ట్రాల వాహనాలు ఓలా ఉబర్ లలో నడవడంతో మాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాదాపూర్ నుండి ఎయిర్పోర్ట్ వెళితే కస్టమర్ దగ్గర నుండి 850 రూపాయలు వసూలు చేస్తున్న కంపెనీలు.. మాకు మాత్రం అదే ట్రిప్పుకు 450 రూపాయలు చెల్లిస్తున్నాయి.


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


## బెట్టింగ్ యాప్స్ అంశంపై ప్రకాశ్ రాజ్ వివరణ..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో నటుడు ప్రకాశ్ రాజ్ పై కూడా కేసు నమోదైందంటూ వార్తలు రావడం తెలిసిందే. ఈ కథనాలపై ప్రకాశ్ రాజ్ స్పందించారు. సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం తాను ఓ సినిమా చిత్రీకరణలో ఉన్నానని వెల్లడించారు. తాను ఓ బెట్టింగ్ యాప్ ప్రకటనలో నటించానంటూ సోషల్ మీడియా, మీడియాలో కథనాలు రావడం చూశానని, అందుకే ఈ వీడియోతో బదులిస్తున్నానని తెలిపారు. బెట్టింగ్ యాప్స్ కు సంబంధించి పోలీసుల నుంచి తనకు ఎలాంటి సమన్లు రాలేదని స్పష్టం చేశారు. 2016లో ఓ గేమింగ్ యాప్ కు పబ్లిసిటీ చేశానని, కొన్ని నెలల తర్వాత అది ఇల్లీగల్ అని తెలియడంతో, ఆ కాంట్రాక్ట్ నుంచి వైదొలిగానని వెల్లడించారు. అక్కడ్నించి గాంబ్లింగ్ కు సంబంధించి ఎలాంటి ప్రకటనల్లో నటించలేదని వివరించారు. అయితే, తాను గతంలో ప్రచారం చేసిన గేమింగ్ సంస్థను 2021లో వేరొకరు కొనుగోలు చేసినట్టు తెలిసిందని, వారు తన పాత ప్రకటనలతో ప్రచారం


సంపుటి: 01 సంచిక : 170. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.21.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

మహబూబ్‌నగర్ :అమృత్ తెలంగాణ: జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారుల సూచనలను పాటిస్తూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజరు మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ ఉన్నతాధి కారులు, సహాయక బృందాల ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల జరుగు తున్న సహాయక చర్యలపై, తీసుకోవాల్సిన భద్రత ప్రమాణాలను విశ్లేషిం చారు. సహాయక పనులకు ఆటంకంగా ఉన్న ఊట నీటిని అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్టు తెలిపారు. స్టీలును, మట్టిని పూర్తిస్థాయిలో తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. పెద్ద పెద్ద బండ రాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్టు తెలిపారు.నీటి ఊటలు, మట్టి ఎక్కువగా ఉండటం వంటి సవాళ్లను అధిగమించేందుకు యంత్రాలు, ప్రత్యేక నిపుణులను రంగంలోకి దించినట్టు వివరించారు. సహాయక చర్యలు ప్రతి రోజూ 5 షిప్టులుగా కొనసాగుతున్నాయని, ఉదయం 7 గంటలకు, 11 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు, రాత్రి 7 గంటలకు, 11 గంటల షిఫ్టుల్లో, ప్రత్యేక సహాయక బృందాలు నిరంతరాయంగా



పనిచేయిస్తున్నారని వివరించారు. టన్నెల్ లోపల జరిగే సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 26 రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా 5 షిఫ్టులుగా పనిచేస్తున్నారని తెలిపారు.

# బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్..

మియాపూర్ :అమృత్ తెలంగాణ: బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన సినీ ప్రముఖులపై రంగారెడ్డి జిల్లా మియాపూర్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ విషయంలో సెలబ్రెటీల పాత్ర సంచలనంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికై చాలా మంది సెలబ్రెటీలపై కేసులు నమోదు కాగా.. విచారణను సైతం ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో తాజాగా ప్రమోద్‌శర్మ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమారు 25 మంది సినీ సెలబ్రెటీలపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేస్తున్న సెలబ్రెటీలపై చర్యలు తీసుకోవాలని ప్రమోద్ శర్మ అనే వ్యక్తి మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో ఎఫ్ఐఆర్ నెంబర్ 393/




2025 కింద కేసులు సెక్షన్లు 318 (4) 112, 49 బీఎన్ఎస్ 3,3(ఏ) 4, టీఎస్ జీఏ, 66-డీ ఐటీఏ2000-2008 సెక్షన్ల కింద పలువురు సినీ ప్రముఖులపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు నమోదైన వారిలో సినీ ప్రముఖులు రానా దగ్గుబాటి, విజరు దేవరకొండ, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, యాంకర్ శ్యామలతోపాటు మరికొందరి పేర్లు ఉన్నాయి. తదుపరి విచారణ అనంతరం వివరాలను వెల్లడిస్తామని సీఐ తెలిపారు.

# గాంధీ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ కోసం అదనంగా 30 పడకలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పెరుగుతున్న రోగులను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో అదనంగా 30 పడకలను ఏర్పాటు చేశారు. అత్యవసర విభాగంలో ఏర్పాటు చేసిన బెడ్లను సద్వినియోగం చేసుకుని మెరుగైన సేవలందించేందుకు వీలుగా గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి గురువారం మెడికల్, పారామెడికల్ విభాగాలతో సమావేశం నిర్వహించారు. రోగులకు మరింత మెరుగైన సేవలందించాలని ఆమె పలు సూచనలు చేశారు. అదనంగా ఏర్పాటు చేసిన 30 పడకల్లో 15 బెడ్లను శస్త్ర విభాగం కోసం, మరో 15 బెడ్లను వైద్య చికిత్స విభాగం కోసం కేటాయించినట్టు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కె.సునీల్, విభాగాధిపతులు డాక్టర్ ఎల్.సునీల్ కుమార్, డాక్టర్ రాజారామ్, డాక్టర్ వాల్యాతో పాటు పలువురు వైద్య అధికారులు, నర్సింగ్, సాంకేతి, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.




# విదేశాలకు వెళ్లొద్దు

వాషింగ్టన్: అమృత్ తెలంగాణ: హెచ్-1బీ వీసాలు ఉన్న వారు, వారి పిల్లలు, అంతర్జాతీయ విద్యార్థులు, చివరికి గ్రీన్‌కార్డులు ఉన్న వారు సైతం విదేశాలకు వెళ్లవద్దని అమెరికా ఇమ్మిగ్రేషన్ అటార్నీలు సలహా ఇచ్చారు. అమెరికా ప్రభుత్వం పర్యాటక నిషేధం విధించిన దేశాల జాబితాలో భారత్ లేనప్పటికీ భయాందోళనలు మాత్రం కొనసాగుతున్నాయి. గ్రీన్‌కార్డులు ఉన్న వారికి అటార్నీలు ఇప్పటికే సూచనలు చేయడం జరిగింది. స్వదేశంలోని అమెరికా కాన్సులేట్‌లో స్టాంపింగ్ ఆలస్యం కావడం, కఠినమైన పరిశీలనలు, సెకండరీ తనిఖీలు, స్వదేశం నుండి తిరిగి వచ్చే వారిని విమానాశ్రయాలలో నిర్బంధించడం వంటి పరిణామాలను ఇందుకు కారణాలుగా చెబుతున్నారు. హెచ్-1బీ వీసాలు లేదా ఎఫ్-1 వీసాలను రెన్యువల్ చేయించుకోవాల్సిన అవసరం ఉన్న వారు అమెరికాను వదిలి వెళ్లే ముందు ఒకటికి రెండుసార్లు



ఆలోచించుకోవాలని సియాటెల్‌కు చెందిన ఇమ్మిగ్రేషన్ అటార్నీ కృపా ఉపాధ్యారు కోరారు. వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కాకుండా సంబంధిత అప్లికేషన్ కేంద్రంలో అవసరమైన పత్రాలు సమర్పించి వీసాలు రెన్యువల్ చేయించుకోవాలని అనుకునే వారి కోసం (దీనినే డ్రాప్‌బాక్స్ అప్పాయింట్‌మెంట్ అంటారు) అమెరికా విదేశాంగ శాఖ నిబంధనలను కఠినతరం చేసింది. ఇదిలావుండగా హెచ్-1బీ వీసాల కోసం గతంలో సమర్పించిన దరఖాస్తులను ఫారిన్ లేబర్ యాక్సెస్ గేట్‌వే (ఫ్లాగ్) వ్యవస్థ నుండి తొలగించే ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. అర్హత కలిగిన ఉద్యోగులను అన్వేషించే అమెరికా కంపెనీలకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతోంది. ఇందులో తాత్కాలిక లేబర్ కండిషన్ దరఖాస్తులే కాకుండా శాశ్వత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తులు కూడా ఉంటాయి. ఇప్పుడు వీటన్నింటినీ ఫ్లాగ్ వ్యవస్థ నుండి తొలగిస్తున్నారు.

# నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయింది : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. "కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు బీఆర్ఎస్ ను ఓడించారు. కారుణ్య



నియామకాలపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థకు జాతీయ స్థాయిలో మూడో ర్యాంక్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీస్ ర్యాంకింగ్ (డీయుఆర్) రిపోర్ట్-కన్జూమర్ సర్వీస్ రేటింగ్ ఆఫ్ డిస్కమ్స్ (సీఎస్ఆర్డీ) రిపోర్ట్ 2023-24లో క్యాటగిరీపరంగా మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నది. ఈ క్యాటగిరీలో మొత్తం 41 విద్యుత్ పంపిణి సంస్థలకు ర్యాంకులు కేటాయింపబడ్డాయి. దక్షిణ డిస్కం తన పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు, ఇతర డిస్కంలతో పోల్చుకుంటే అతి తక్కువ సమయంలో విద్యుత్ కనెక్షన్ల మంజూరు, అతి కొద్ది పత్రాలతో వివిధ సేవలు పొందేలా నియమ నిబంధలను సరళతరం చేయడం, ఖచ్చితమైన బిల్లింగ్, సరైన మీటరింగ్ కోసం ఐర్



పోర్ట్ ఆధారిత మీటర్లను అమర్చడం, వినియోగదారుల ఫిర్యాదులు వెంటనే పరిష్కరించడం, విద్యుత్ కార్యాలయాలను సందర్శించకుండానే నేరుగా ఆన్‌లైన్‌లో సంస్థ వెబ్‌సైట్ ద్వారా/ మొబైల్ యాప్ ద్వారా దాదాపు 99 శాతం విద్యుత్ సంబంధిత సేవలు పొందేలా ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, తమ వినియోగదారులకు, అధికారులకు, సిబ్బందికి అభినందలు తెలిపారు. భవిష్యత్ లోనూ సంస్థను మరింత ఉన్నత స్థానాలకు చేరేలా కృషి చేయాలని సూచించారు.

# 13 నెలలు..ఏడు హామీలకోసం ఉద్యమం

న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: 13 నెలల తర్వాత.. శంభు సరిహద్దు ప్రయాణికుల కోసం తెరిచారు. దాదాపు 404 రోజుల తర్వాత పంజాబ్, అంబాలా మార్గంలో వాహనాలు నడుస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. ఏడు హామీల కోసం రోడ్డెక్కిన అన్నదాతల్ని.. ఎలాగైనా దెబ్బకొట్టాలన్న కేంద్రం వ్యూహం ఫలించింది. ఓ వైపు రైతు నేతలతో చర్చలకు రమ్మని పిలిచి.. సరిగ్గా వారు లేని సమయం చూసుకుని జేసీబీలతో పోలీసులు రెచ్చిపోయారు. శంభు ,ఖనౌరి సరిహద్దుల నుంచి రైతులను తొలగించి, బుల్డోజర్ల సహాయంతో అక్కడి తాత్కాలిక నైట్ షెల్టర్లను కూల్చివేసారు. ఈ మార్గంలో రైతులు దాదాపు 13 నెలలుగా నిరసనలు చేస్తున్నారు.

గతేడాది నవంబరు 26 నుంచి నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు డాక్టర్ల బృందం పర్యవేక్షిస్తోంది. కాగా రైతు ఆందోళనల నేపథ్యంలో రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్‌ను జలంధర్ లోని పిమ్స్ (పంజాబ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)కి పంజాబ్ పోలీసులు తరలించారు. గురువారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో ఆయనను ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఆసుపత్రి వెలుపల భారీగా పోలీసు బలగాలు మోహరించాయి.

కాగా, బుధవారం రైతులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన బాట పట్టారు. శంభు, ఖనౌరీ సరిహద్దుల్లో నిరసనలు చేపట్టిన రైతులను పోలీసులు బలవంతంగా తరలించడాన్ని భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) రైతు సంఘం నేత రాకేశ్ తికాయత్ ఖండించారు. ఒకవైపు రైతు డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం రైతు సంఘాలతో చర్చలు జరుపుతోంది. మరోవైపు నిరసన చేస్తున్న రైతుల్ని అరెస్టు చేస్తోంది. ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను అని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

మరోపక్క వందమందికి పైగా రైతులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని రైతు సంఘాలు తెలిపాయి. ఇదిలావుండగా శంభు, ఖానౌరి ఏరియాల్లో మకాం వేసి ఏడాది కాలంగా ఆందోళనలు చేస్తున్న రైతులను పంజాబ్ పోలీసులు బలవంతంగా తరలించి, నిరసన ప్రాంతాల్లో రోడ్లను క్లియర్ చేస్తున్నారు. సరిహద్దులను తిరిగి తెరవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పంజాబ్ మంత్రి హర్పాల్ సింగ్ చీమా సమర్థించుకున్నారు. కాగా కాంగ్రెస్, అకాలీదళ్ నేతలు మాత్రం ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించాయి. కేంద్ర ప్రభుత్వంతో రైతు నేతల తదుపరి దఫా చర్చలు మే 4న జరగనున్నాయి.

పోలీసుల అరాచకం, అణచివేత




తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నిర్మాణాలు, వేదికలను తొలగించిన వెంటనే రెండు హైవేలపైనా రాకపోకలకు మార్గం సుగమం చేస్తామని పోలీసులు చెప్పారు. రైతులు పెట్టుకున్న ట్రాలీలను, ఇతర వాహనాలను అక్కడ నుంచి తీసివేస్తున్నారు. పోలీసుల అణచివేత చర్యలతో శంభు సరిహద్దు ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. బుధవారం వరకు ఈ తాత్కాలిక నిర్మాణాలు, ట్రాలీలే రైతులకు ఆశ్రయం కల్పించాయి. కానీ గురువారం నాటికి ఒక్కసారిగా అవన్నీ నేలమట్టమయ్యాయి. ట్రాఫిక్‌ను పునరుద్ధరించేందుకు వీలుగా జెసిబి యంత్రాలతో వాటన్నింటినీ శిథిలాల గుట్టగా మార్చేశారు. వంటకు ఉపయోగించే పాత్రలు, గ్యాస్ సిలిండర్లు, టీ కెటిళ్ళు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, కుర్చీలు, టేబుళ్ళు, పరుపులు, బట్టలు ఇలా గతేడాది ఫిబ్రవరి నుండి రైతులు ఉపయోగించిన ప్రతీ వస్తువూ రోడ్లపై చెల్లాచెదురుగా పడి వున్నాయి. తమకు ముందుగా ఎలాంటి సమాచారం అందించలేదని, అకస్మాత్తుగా పోలీసులు వచ్చి విధ్వంసానికి దిగారని రైతు నేత ఒకరు చెప్పారు. పోలీసులు ఈ చర్యలకు దిగడానికి ముందుగా భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించారు. అందులో అంబులెన్సులు, బస్సులు, అగ్నిమాపక యంత్రాలు, అల్లర్ల నిరోధక బృందాలు వున్నాయి. దాదాపు 3వేల మంది పోలీసులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. అక్కడ నుండి ఖాళీ చేయడానికి రైతులకు కేవలం పది నిముషాలు సమయమిచ్చారు. లేనిపక్షంలో వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో తరలిస్తామని హెచ్చరించారు.

# తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తాం: స్మితా సబర్వాల్

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: మే నెలలో మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా నిర్వహిస్తామని పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ అన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని, ఈ ప్రాంతానికి 2,500 ఏళ్ల చరిత్ర ఉందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించినట్లు చెప్పారు. రామప్ప, వేయి స్తంభాల గుడి, చార్మినార్, గోల్కొండ కోటలాంటి అద్భుతమైన కట్టడాలు ఉన్నాయని అన్నారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు చాలా ప్రాముఖ్యత ఉందని గుర్తు చేశారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణ




పెట్టింది పేరని స్మితా సబర్వాల్ తెలిపారు.

# మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

## అన్ని పార్టీలో ఉన్న మాల రాజకీయ నాయకులు వెంటనే రాజీనామా చేయాలి....

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి. మాల మానాడు నాయకుల హెచ్చరిక



అన్ని పార్టీల్లో ఉన్న మాల రాజకీయ నాయకుల దిష్టిబొమ్మల దహనం



మాల రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహిస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

నిర్మల్ జిల్ల మార్చి 20 ( అమృత్ తెలంగాణ ) నిర్మల్ జిల్లా కేంద్రంలో మాలనా మానాడు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ మన అన్ని పార్టీల్లో ఉన్న మాల రాజకీయ నాయకులు అని చెప్పుకుంటూ ఎస్సీ వర్గీకరణ బిల్లు లో మాల లకు అన్యాయం జరుగుతున్న మాట్లాడని కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ పార్టీ మాల నాయకుల దిష్టి బొమ్మ దహన కార్యక్రమం ఆర్డిఓ ఆఫీస్ ముందర జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ లు కుంటోల్ల వెంకటస్వామి, బత్తుల రంజిత్ కుమార్, కో కన్వీనర్ లు బొడ్డు లక్ష్మణ్, ఈ పురుషోత్తం, ఆకుల రమేష్, పుష్పూరు సతీష్, గోలి గంగాధర్, కురాన్ పేట్ గంగాధర్, కొంతం శ్రీనివాస్, దౌడ సత్యనారాయణ, పులి అశోక్, సరుగు సాయన్న, మాదాసు భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లోని కన్యక పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న వైశ్య కుల గురువు శ్రీ వామన శ్రమ మహా స్వామీజీ 21వ శ్రీ గురు పట్టాభిషేక మహోత్సవం ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్లి న్యూస్ ఈ సందర్భంగా స్వామీజీ వారి పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉండన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో వైశ్య కులస్తుల పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. దేశంలో ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లిన అక్కడ ఆర్యవైశ్యులు నిర్మించిన సత్రాలు కనిపిస్తాయన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మార్చి 8 మహిళా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, అధికారులకు సమాఖ్య సభ్యులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు నేడు తమ స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమైన విషయమని తెలిపారు. జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకుగాను డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు అందించుటకై కొయ్య బొమ్మల తయారీలో వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో పొనికి వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకొని వ్యాపారం, స్వయం ఉపాధి ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా స్వయం సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణ వితరణ, తదితర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. మితిమీరిన ఎరువులు వాడి పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా నేడు ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని తెలిపారు. సాంప్రదాయ పంటలు, సాంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు మళ్లే విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీనికోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారిగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్ ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మహిళల తో కలిసి కేక్ ను కోసి మహిళలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి బోర్డు పరీక్షలను ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల పట్ల భయాన్ని ఒత్తిడిని అధిగమించేలా విద్యార్థుల్లో మానసిక స్థైర్యం నింపాలన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో ముఖ్యమని, పరీక్షలకు సంబంధించి ఎవరైనా తప్పుడు సమాచారాన్ని, పుకార్లను వ్యాప్తి చేస్తే సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలకు సంబంధించి ఎవరికైనా ఎలాంటి సందేహాలున్నా ఎస్ ఎస్ సి కంట్రోల్ రూమ్ నంబరు 90599 87730 ను సంప్రదించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమాచారం విద్యార్థులకు వివరంగా తెలియజేయాలన్నారు. విద్యార్థులకు తమ వెంట పరీక్ష కేంద్రంలోనికి పెన్నులు, పెన్సిల్, పరీక్ష ప్యాడు లను అనుమతిస్తారని, తెలిపారు. సెల్ ఫోన్ సహా ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. అన్ని పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటల లోపు పరీక్ష కేంద్రాలలోనికి చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు ఎం. పరమేశ్వర్, పద్మ, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం... టెలి కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపర్డెంట్లు, విద్యాశాఖ అధికారులతో ఎస్ఎస్ సి పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు, నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న పలు పాఠశాలలు, కేజీబివి లకు చెందిన విద్యార్థులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకొని ముందుగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలన్నారు. పరీక్షల పై ఎటువంటి భయాన్ని పెట్టుకోకుండా మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు సరైన నిద్ర, ఆహారం తప్పనిసరి పాటించాలన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, దిగ్విజయంగా పరీక్షలు రాయాలని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానా కార్యక్రమం....

## పుట్టినరోజు పురస్కరించుకొని విద్యార్థులతో కేక్ కట్ చేశారు...



కొండాపూర్ శాంతి నికేతన్ మానసిక విద్యార్థులకు అన్నదానం చేసిన సేవ ఫౌండేషన్ సభ్యులు



మానసిక విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి బర్త్డే జరుపుకున్న సేవ ఫౌండేషన్ సభ్యుడు అభి

నిర్మల్ జిల్ల మార్చ్ 20 అమృత్ తెలంగాణ నిర్మల్ మండలంలోని కొండాపూర్, శాంతినికేతన్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జి. శ్రీనివాస్, బి. రాజు. పి. నరేష్, అన్నదానా కార్యక్రమం నిర్వహించరు మరియు విద్యార్థులకు పళ్ళు, బిస్కెట్స్ పంపిణీ చేసారు అలాగే సేవ ఫౌండేషన్ సభ్యుడు యు. అభి, పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల తో కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్ చెనిగారపు చిన్నయ్య, ప్రిన్సిపాల్ సాయిప్రసాద్, టీచర్ రేఖ, పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవ..అని , అన్నివర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి....

నిర్మల్ జిల్లా నర్సాపూర్ మార్చ్ 20 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం వల్ల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు బిసి రిజర్వేషన్ ఎస్సీ రిజర్వేషన్ బిల్లులను అమలు చేసి సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలను భారతదేశంలో నెరవేర్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ వారికి సబ్సిడీలు అమలు చేస్తూ అన్ని వర్గాలను దుష్ట పెట్టుకుని సంక్షేమలను అమలు చేస్తున్న మని అన్నారు . కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు




హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాదాభిషేకం

# నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం పోతున్న వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత..

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి......

నిర్మల్ జిల్లా ముధోల్ మార్చి 20 అమృత్ తెలంగాణ ముధోల్ నివాసి రజియా బేగం రియాజ్ కొద్ది రోజుల నుండి ఆరోగ్యం తో బాధపడుతూ న విషయాన్ని ముధోల్ మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్ మాజీ ఏమ్మెల్యే జి విఠల్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్లగా ముధోల్ మాజీ శాసనసభ్యులు ఈ విషయమై నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి సుమారు రెండు లక్షల నాలబాయ్ వేల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ముధోల్ శాసనసభ్యులు గురువారం స్వయంగ నిమ్స్ ఆసుపత్రి కి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు డబ్బులను అందచేయటం జరిగింది. కుటుంబ సభ్యులు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన నిర్మల్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క కు మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.




సీఎం రిలీఫ్ ఫండ్ ప్రొసీడింగ్ కాపీ




సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాటన్ పై అవగాహన సదస్సు....

## శ్రద్ధగా విన్న విద్యార్థులు... మంచి చదివే వారి భవిష్యత్తు కు పునాది కానిస్టేబుల్ చేవన్ కృష్ణ



పాఠశాల విద్యార్థినులతో చేవాన్ కృష్ణ




విద్యార్థులకు పెన్నులను అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా మార్చి 20 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న చౌహన్ కృష్ణ, ఎగ్జామ్ ఫ్యాటన్ మీద అవగాహన కల్పించి, వాళ్లకు పరీక్షల్లో వచ్చే ప్రశ్నలకి ఏ విధంగా సమాధానం చేయాలో వివరించడం జరిగింది అదేవిధంగా పరీక్ష రాసే సమయంలో భయాందోళనకు గురి కాకుండా ప్రశ్నలన్ని అర్థం చేసుకొని సమాధానం వ్రాయమని చెప్పడం జరిగింది,ఈ పాఠశాల నుండి ఈ అకాడమీక్ సంవత్సరంలో కనీసం పదిమందికైనా 520 పైన మార్కులు సాధించాలని చెప్పడం జరిగింది,పదవ తరగతి అయిపోయిన తర్వాత విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని తమకంటూ ప్రత్యేక పేరు ఏర్పరచుకోవాలని చెప్పారు అదేవిధంగా ఆ లక్ష్యం కోసం నిరంతరం కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని తెలియజేశారు,ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులు ముఖ్యంగా పేద వర్గానికి చెందిన వారే కాబట్టి పేదవాడికి ఉన్న ఒకే ఒక ఆయుధం కేవలం చదువు మాత్రమేనని ఆ చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించి పేదరికాని నిర్మూలించాలని లేదంటే మనకంటూ జీవితంలో గుర్తింపు రాదని తెలియజేయడం జరిగింది, చదువు లేకుంటే పేదోడికి ఉన్నతి ఉండదు కాబట్టి జీవితంలో విజయం సాధించేంత వరకు చదువుని వదలకూడదని మోటివేషన్ చేయడం జరిగింది దానితోపాటు విద్యార్థులకు స్నాక్స్ ఇచ్చి రేపటి పరీక్ష రాయడం కోసం పెన్నులు పంపిణీ చేయడం జరిగింది

# రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ గురువారం మాట్లాడుతూ రాజు యువ వికాస పథకంలో నిరుద్యోగులు ఆర్థికంగా ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5,000 మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్క లబ్ధిదారుడికి నాలుగు లక్షల వరకు రుణం చేసి 60-80 శాతం వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరూపితం అయింది అన్నారు రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు జతచేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండు రోజున మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు నిరుద్యోగ యువత అవకాశాన్ని ఉపయోగించుకొని ఉపాధి పొందగలరని కోరారు

# ప్రతిపక్షల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మద్దు.. దశలవారీగా ప్రభుత్వ పథకాలు అమలు

ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పథకాల పట్ల ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని ఎట్టి పరిస్థితుల్లోనూ పథకాల హామీలను అర్హతలను బట్టి అమలు కావడం ఖాయమని అధివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ -బిజెపి పార్టీ దొందు దొందుగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలను వక్కతు పలుకుతూ లేనిపోని అపోహలను సృష్టిస్తూ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం పట్ల ప్రజలు అప్రమంతంగా ఉంటూనే వారిని గమనించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలయ్యే పథకాలన్నీ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు కావాలనే ప్రతిపక్షులు అనవసరంగా రాద్ధాంతలను సృష్టిస్తూ కాంగ్రెస్ పార్టీ పైన పని కట్టుకొని వారు ఆసత్య ప్రచారాలను చేయడం దిగజారుడు రాజకీయాలకు నీచంగా పాల్పడుతున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యత నీరు పేదలైన వర్గాలకు ప్రభుత్వ పథకాలను అందించడం అది ప్రభుత్వ బాధ్యతనని అన్నారు తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరయంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు ఖానాపూర్ వెడ్మ భోజ్జు పటేల్ నియోజకవర్గ వ్యాప్తంగా వెనుకబడిన గిరిజన ఆదివాసి మండలల నే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అభినందించారు అట్టడుగునున్న ప్రజలకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన కర్తవ్యమ్ అన్నారు ఆత్రం రాజేశ్వర్ ఆత్రం వసంతరావు ఊర్వేత ఆనందరావు జాదవ్ రోహిదాస్ పాల్గొన్నారు

# ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఎన్నికల కు ముగిసిన నామినేషన్ ల ప్రక్రియ



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఖానాపూర్ : ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నేటి వరకు నామినేషన్ లు దాఖలు చేశారు ఇందులో అధ్యక్ష పదవికి ఎం.సురేష్ కుమార్, మట్టేరి శేఖర్,జి. కిశోర్ కుమార్ లు జనరల్ సెక్రెటరీ కి పి.రాజలింగం,ఎం.వెంకట్ నర్సయ్య, ట్రెజరర్ కి పి.రాజు, జాయింట్ సెక్రెటరీ కి పీలి కమలాకర్,లైబ్రరీ సెక్రెటరీ కి టి సురేందర్ లు నామినేషన్ లు దాఖలు చేశారని 21 న నామినేషన్ ల పరిశీలన, 22 నామినేషన్ల ఉపసంహరణ 27 న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు కమోజీ వేణుగోపాల్ షబ్బీర్ పాషా లు విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు

# టిఎన్జిఓ హౌమ్స్ నాన్ గెజిటెడ్ నూతన జిల్లా అధ్యక్షునిగా తొగరి దయాకర్ నియామకం



నియామక పత్రం అందుకుంటున్న టీఎన్జీఓ హౌమ్ నాన్ గెజిటెడ్ నూతన అధ్యక్షునిగా తొగరి దయాకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ అర్ధ గణాంఖ శాఖ(Economics & Statistics) నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అదిలాబాద్ జిల్లా ఎన్నికలు స్థానిక టివిఎన్జీఓ సంఘ భవనంలో నిర్వహించారు...ఎన్నికల అధికారిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు సంద అశోక్ వ్యవహరించారు...అర్ధ గణాంఖశాఖ(Economics & Statistics) నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడి గా తొగరి దయాకర్, కార్యదర్శి గా కడదరపు అభిలాష్, వైస్ ప్రెసిడెంట్ గా జె.గంగా రెడ్డి , జాయింట్ సెక్రటరీ గా జె.పూజిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా యం.మహేందర్ రెడ్డి, ట్రెజరర్ గా యస్. నిర్మల, కార్యనిర్వాహక సభ్యులు గా డి.శ్రీనివాసులు, యన్.ప్రసాద్ , టీ.సాయ్ చరణ్ ఎన్నికైనారు....ఎన్నికైన కార్యవర్గం 2025 నుండి 2028 వరకు ఉంటుంది..టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు సంద అశోక్ మాట్లాడుతూ ఉద్యోగులు సంఘం బలోపేతం కోసం పనిచేయాలని కోరారు.అలాగే అర్ధ గణాంక శాఖలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు... ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్ సభ్యులు సంజయ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లోని నలంద కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వన్ నేషన వన్ ఎలక్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ లోని నలంద కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వన్ నేషన వన్ ఎలక్షన్ వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ రెండు రోజుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... పార్లమెంట్ చట్టాలు రూపొందిస్తే పాలకులకు తప్ప ప్రజలకు తెలిసేది కాదన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో పీఎం నరేంద్రమోదీ కొత్త చట్టాల అమలుకు వారిని భాగస్వాములు చేస్తున్నారన్నారు. ఒకే సారి అన్ని ఎన్నికలు నిర్వహిస్తే సమయంతో పాటు వందల, వేల కోట్ల ప్రజల ధనం వృథా కాకుండా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు వన్నేషన్ వన్ ఎలక్షన్కు మద్దతు తెలిపాలన్నారు. . ఈ కార్యక్రమంలో ఎన్వైకే అధికారి సుశీల్ బర్ద్, కళాశాల ప్రిన్సిపల్ పున్నరావ్, వైస్ ప్రిన్సిపాల్ విజయ్ గోపాల్, విశ్రాంత అధ్యాపకులు విజయ్ బాబు. బిజెపి నాయకులు ముకుందరావు అశోక్ రెడ్డి శివ త తదితరులు పాల్గొన్నారు

# మహిళా శక్తి క్యాంటీన్లను పరిశీలించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంటీన్ నిర్వహకులతో మాట్లాడుతూ, వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు, అధికారులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని, అల్పాహారాన్ని అందించాలన్నారు. భోజనం తయారు చేసే ప్రదేశాన్ని ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనానికి నాణ్యమైన సరుకులను వినియోగించాలని సూచించారు. అంతకుముందు పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని మహిళా శక్తి క్యాంటీన్ల సందర్శించి, చికిత్స కోసం వచ్చే రోగులకు, రోగుల సహాయకులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి సుభాష్, మహిళా శక్తి క్యాంటిన్ల నిర్వాహకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

బజార్ హత్నూర్ : బీసీ సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్అన్నారు.గురువారం మండల కేంద్రంలో అసెంబ్లీలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్బంగా ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చెసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతు బీసీల కోసం బీసీ అభివృద్ధి ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని దేశంలో ఎక్కడ లేని విధంగాకులగనన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక ఘట్టమని ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి సీఎంకి మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లెపూల నర్సయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజు యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ పో రెడ్డి నారాయణ, శివయ్య, పాషపు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్, పాషా బాయ్, రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పాల్గొన్నారు.

# 20 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం స్వాధీనం - ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్.

దాదాపు రూ 40 వేల విలువగల ప్రభుత్వ రాయితీ బియ్యం,
తరలిస్తున్న వాహనం స్వాధీనం.
4 గురి పై కేసు నమోదు.
అక్రమ సరుకు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బుధవారం రాత్రి ఉట్నూర్ మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఒక వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 20 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం లభ్యమైందని ఉట్నూరు ఎ ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. అక్రమంగా సరుకు రవాణా చేసే ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అక్రమ రవాణా చేస్తున్న దళారుల పై ఉట్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయబడిందని తెలిపారు. కేసు నమోదు అయిన వారి వివరాలు

1) నల్లన్న కిష్టయ్య s/o బుచ్చన్న, ఉట్నూర్, రేషన్ షాప్ డీలర్.
2) ఠాకూర్ అరుణ్ సింగ్ s/o ధారా సింగ్, ఉట్నూర్, వాహన డ్రైవర్.
3) ఠాకూర్ ధారా సింగ్ S/O శంభు సింగ్, ఉట్నూర్,
4) గ్యాన్ సింగ్

ప్రభుత్వ రాయితీ బియ్యం తక్కువ ధరకే కొని ఎక్కువ ధరలకు అమ్ముతున్న దళారి. ఈ ముగ్గురిపై కేసు నమోదు అయిందని తరలిస్తున్న వాహనం (AP 01 T 4257) స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అక్రమ వ్యాపారం ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద నుండి కొనుగోలు చేస్తూ ఎక్కువ ధరలకు అమ్ముతున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఏ ఎస్ పి హెచ్చరించారు.

# సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలను పూర్తిగా రూపుమాపాలి.
నార్నూర్ మరియు గాదిగూడ పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ.
నూతన సిబ్బందికి విధులపై పూర్తి అవగాహనను కల్పించాలి.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్నందున ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఈరోజు సాయంత్రం నార్నూర్ మరియు గాదిగూడ పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. మొదటగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ లు పరిశుభ్రతను కలిగి ఉండాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా విధులను నిర్వర్తించాలని తెలిపారు. రిసెప్షన్ సెంటర్లను వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదు దారు యొక్క అభ్యర్థిని స్వీకరించి సత్వర పరిష్కారం అందించే దిశగా సిబ్బందిని కేటాయించి న్యాయం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు గంజాయి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పండించడం సేవించడం వ్యాపారం చేయడం నేరంగా పరిగణించబడుతుందని ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి చేకూరాదనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ ఐపిఎస్, నార్నూర్ సీఐ రహీం పాషా, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించిన అన్ని నియమాలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లుగా నియమించుకోవాలని, ఏజెంట్ల బాధ్యతలు, హక్కులను తెలియజేయాలని సూచించారు. ఫారం 6, 7, 8 లకి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దుకునే అవకాశం కల్పించడం జరిగిందని, ఓటర్లు తమ పేరు, చిరునామా, తదితర వివరాలు సవరించుకుకోవాలనుకుంటే తహసిల్దార్, మున్సిపల్, ఆర్డీఓ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఇవ్వవచ్చునన్నారు. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకే ఓటరు ఇతర చోట్ల ఓటు హక్కు ఉన్న, నకిలీ ఓటర్ల ఏరివేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం తీసుకునే చర్యల్లో రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, బిజెపి, టిడిపి, వైఎస్సార్ సిపి, ఎంఐఎం ఆమ్ ఆద్మీ పార్టీల ప్రతినిధులు కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, రమేష్, నరేష్, మజార్, షేక్ హైదర్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని మారుమూల ప్రాంతాల గ్రామ ప్రజలు మిషన్ భగీరథ నీటిని త్రాగాలి: జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' నీరు ప్రతి గ్రామానికి అందుబాటులో ఉంది. అదిలాబాద్ జిల్లా గ్రామస్తులు కూడా ఈ నీటిని సురక్షితంగా త్రాగవచ్చని, దీని ద్వారా వేసవిలో నీటి సమస్యలు రాకుండా ఉంటాయని ఆన్నారు. ఖండాల, గ్రామస్తులు, సుంగాపూర్ గోండు గూడ, లంబాడి తాండ , కొలాంగుడ గ్రామాలను అధికారులు నీటి సమస్య పై సందర్శించడం జరుగుతున్నదని, ఖండాల గ్రామస్తులు, సుంగాపూర్ గోండు గూడ గ్రామంలో సుమారు 70 కుటుంబాలు , కొలంగూడ గ్రామంలో సుమారు 48 కుటుంబాలు లంబాడి తాండ గ్రామంలో సుమారు 112 కుటంబాలు నివసిస్తున్నాయి ఈ గ్రామాలలో మిషన్ భగీరథ నీరు వస్తుంది కానీ గ్రామస్తులు నీరు త్రాగడానికి నిరాకరించడం తో ఎక్కడో సుదూర దూరంలో ఉన్న చేతి పంపు, బావుల నుండి నీరు తెచ్చుకుంటున్నారని తెలిపారు. గ్రామస్తులు మిషన్ భగీరథ నీరు త్రాగడం వల్ల ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని, మిషన్ భగీరథ నీరు త్రాగడం వల్ల గ్రామాల్లో నీటి సమస్య ఉండదన్నారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల బావులు, చేతి పంపులలో నీరింకిపోవడం లాంటివి జరిగితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని, ట్యాంకర్ల తో నీటిని సరఫరా చేయడం జరుగుతుందనీ ఆన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



జన్నారం :అమృత్ తెలంగాణ: ఈనెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రేవంత్ ని ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం, మంచిర్యాలలోని ఎఫ్ఎసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలం పోచయ్య ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్ అన్నారు. గురువారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి విశేషమైన కృషి జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి సారధ్యంలో టీజీఆర్ఎస్ఏ కృషి ఫలితంగా ఇప్పటికే పదోన్నతులు, కొత్త డివిజన్లకు, మండలాలకు అదనపు సిబ్బందికి పోస్టులతో పాటు, క్షేత్రస్థాయిలో పని చేసేందుకు ప్రతి గ్రామానికో అధికారి పోస్టుల మంజూరు చేయించిన విషయం తెలిసిందే అన్నారు. వీటితో పాటు ఇంకా సాధించాల్సిన అదనపు పోస్టులే కావచ్చు లేదా రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇతర శాఖాపరమైన అంశాలను గురించి ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఏర్పడిందన్నారు. అందులో భాగంగానే ఈనెల 23న(ఆదివారం) మంచిర్యాల లో ఎఫ్ ఎస్ ఏ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి రెవెన్యూ ఉద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, తదితరులు పాల్గొననున్నారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి డి టి రామ్మోహన్ డివిజన్ అధ్యక్షులు సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసమే సంక్షేమ పథకాలు అమలు..




జన్నారం :అమృత్ తెలంగాణ: పేదల కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో 126 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, పేదోడి కళ్ళలో ఆనందాన్ని నిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో పేదల న్యాయం జరగనుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్, మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ పసియుల్ల నాయకులు గుర్రం మోహన్ రెడ్డి ఏనుగు సుభాష్ రెడ్డి రాజశేఖర్, నందునాయక్ మాజీ ఎంపీపీ మత్స్య శంకరయ్య ఇసాక్ డి. కరుణాకర్, నందు నాయక్ అల్లం వెంకటరాజం, లకావత్ తిరుపతి, మామిడిపల్లి ఇందయ్య దుమల రమేష్, షాకీర్ ముజ్జు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..



రాయపోల్ :అమృత్ తెలంగాణ: అంగన్వాడీ కేంద్రాలను గర్భిణులు బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్వాడి కేంద్రం-3 లో ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. చిన్నారులు అందరూ అంగన్వాడి కేంద్రం సంరక్షణలో ఉండాలన్నారు. గర్భిణీ మహిళలు మామూలు సమయంలో తీసుకునే ఆహారాన్ని గర్భిణీ సమయంలో తీసుకుంటున్నారని దానివల్లనే శిశు మరణాలు పెరుగుతున్నాయన్నారు. గర్భిణీ మహిళలు సమతుల పోషకాహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. బాలింతలు, గర్భిణీ మహిళలు ప్రతిరోజు పాలు, గుడ్డు, ఆకుకూరలు, మాంసకృత్తులు, పప్పు వంటి సమతుల ఆహారాన్ని తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తే పండంటి బిడ్డకు జన్మనిస్తారని పేర్కొన్నారు. కాబట్టి గర్భిణీ, బాలింత, మహిళలు చిన్నారుల అందరికీ అంగన్వాడీ కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడి ఆయా పెంటమ్మ, గర్భిణి, బాలింత మహిళలు పాల్గొన్నారు.

# జన్నారంలో బీసీ నాయకుల సంబురాలు..



జన్నారం :అమృత్ తెలంగాణ: బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడంపై బీసీ కులాల ఉద్యమ పోరాట సమితి నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. సందర్భంగా బీసీ ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొడూరి చంద్రయ్య మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా బీసీ సంఘాలు చేస్తున్న పోరాటం ఫలించిందన్నారు. బీసీ బిల్లును ఆమోదించడం తో సీఎం రేవంత్రెడ్డికి, ఆమోదించిన ప్రతిపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అనం తరం తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్ర మంలో బీసీ ఉద్యమ పోరాట సమితి జిల్లా నాయకులు కడార్ల నర్సయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ, గం గాధరౌడ్, అశోక్, రాగుల శంకర్, మూల భాస్కర్, ఐలవేని రవి, పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీనివాసగౌడ్, నాగెందర్, రమణ, వెంకటేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏండ్ల పోరాట ఫలితమే కుల గణన..

తొగుట :అమృత్ తెలంగాణ: మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల పోరాటం వల్లనే కుల గణన బిల్లు అసెంబ్లీలో చట్టబద్ధత చేశారని మండల పరిధిలోనీ వెంకట్రావుపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రాత్రి వెంక టరావుపేటలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపా కాయలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసు కున్నారు.

ఈ కార్యక్రమంలో ఈదుగల్ల స్వామి, పులిగారి గణే ష్ ,భాస్కర్, నర్సింలు, ఈదుగల్ల కరుణాకర్, శ్రీని వాస్, జంగపల్లి ఆంజనేయులు, స్వామీ, శ్రీకాంత్, అనిల్, స్వామీ, చింటూ, కుమార్, నాగరాజ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఎమీ జాక్సన్ కొత్త డేటింగ్ పై ఆగని రూమర్లు




అందాల ఎమీ జాక్సన్ బ్రిటన్ కి చెందిన బిలియనీర్ జార్జి పనాయటౌని పెళ్లాడి ఒక బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఇటీవల ఈ జంటకు బ్రేకప్ అయ్యిందన్న గుసగుసా వినిపిస్తోంది. అంతేకాదు గాసిప్ గర్ల్ స్టార్ ఎడ్ వెస్ట్ విక్ తో ఎమీజాక్సన్ గత కొంతకాలంగా డేటింగ్ చేస్తోందని కథనాలొస్తున్నాయి. ఇటీవలే వెస్ట్ విక్ పుట్టినరోజు వేళ ఇద్దరూ అతని కుటుంబంతో కలిసి సెలబ్రేట్ చేసుకోవడం ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఎడ్ విక్ 35వ పుట్టినరోజు వేడుకల్లో ఎమీజాక్సన్ అతడికి ఎంతో సన్నిహితంగా కనిపించింది. ఈ వీడియోలో ఎడ్ తన పుట్టినరోజు కేక్ ను కట్ చేస్తున్నప్పుడు అమీ అతనితో పాటు నిలబడి కనిపించింది. తన ప్రియమైన వారితో కలిసి వేడుకలో ఎడ్ విక్ నవ్వులు చిందిస్తూ కనిపించాడు. ఎడ్ విక్ తన బర్త్ డే కేక్ కట్ చేసి కొవ్వొత్తులను ఊదుతూ ఈ వీడియోలో కనిపించాడు. ఎడ్- ఎమీజాక్సన్ జంట ఇటీవల రాయల్ అస్కాట్- 2022కి హాజరయ్యారు. ఈ సంవత్సరం ప్రారంభంలో స్పెయిన్ లో విహారయాత్రలో కూడా కనిపించారు. గత డిసెంబర్ లో సౌదీ అరేబియాలోని రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో మొదటిసారిగా ఒకరినొకరు కలుసుకున్నారు. తక్షణమే ప్రేమలో పడ్డారు. ప్రస్తుతం ఆ ఇద్దరి అనుబంధంపైనా మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఆ ఇద్దరి నుంచి ఎలాంటి ప్రకటనలు రాలేదు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఎమీ జాక్సన్ చివరిగా 2.0 చిత్రంలో కనిపించింది. ఇందులో రజనీకాంత్ – అక్షయ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. ఎమీ ప్రస్తుతం యునైటెడ్ కింగ్ డమ్ లో నివాసం ఉంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో .. తన కొడుకు ఆండ్రియాస్ కొంచెం పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలనుకుంటున్నానని .. భారతదేశంలో షూటింగ్ లను మిస్సవుతున్నానని కూడా పేర్కొంది.

# నిలువెత్తు అందగత్తె అదరహో




తెలుగు ప్రేక్షకులకు ఎస్ ఎం ఎస్ సినిమా తో పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా. ఈ అమ్మడు తక్కువ సమయంలోనే బ్యాక్ టు బ్యాక్ చిన్నా మీడియం రేంజ్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు ను దక్కించుకుంది. హీరోయిన్ గా తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా నటిస్తూ దాదాపు పుష్కర కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న రెజీనా ఇప్పటికి కూడా పలు సినిమాల్లో నటిస్తూ ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న పలు సినిమాలు చర్చల దశలో.. కొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి. హీరోయిన్ గానే కాకుండా స్పెషల్ సాంగ్ లో కనిపించడం.. ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తూ బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా తగ్గేదే లే అన్నట్లుగా అందాల ఆరబోత చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తోంది. తాజాగా రెజీనా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద్ద ఎత్తున అందాల ఆరబోత చేయకున్నా కూడా నిలువెత్తు అందం అనిపించేలా బాటమ్ యాంగిల్ ద్వారా ఈ అమ్మడి అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. ఫైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ కొంటగా చూస్తున్న రెజీనా అందం ను చూసి ప్రతి ఒక్కరు కూడా అదరహో అనకుండా ఉండలేరు అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. ఇటీవలే మెగాస్టార్ సినిమా లో ఐటెం సాంగ్ చేసిన ఈ అమ్మడు మరిన్ని ఐటెం సాంగ్స్ ను చేసేందుకు సిద్దం అన్నట్లుగా ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ తో అలరించే ముద్దుగుమ్మ రెజీనా స్టార్ హీరోలకు జోడీగా హీరోయిన్ గా నటించే అవకాశాలు మాత్రం ఇప్పటి వరకు దక్కించుకోలేక పోయింది. ఆ ఆఫర్లు రాకపోవడంతో స్టార్ హీరోయిన్ గా మాత్రం ఈ అమ్మడు గుర్తింపు దక్కించుకోలేక పోయింది.

# వింత వ్యాధి గురించి బయటపెట్టిన హీరోయిన్



సినిమా రంగంలో నటీనటులు పైకి ఎంత స్టార్స్ హోదా తో కనిపించినా కూడా తెర వెనుక వారు కూడా అందరిలనే కొన్ని సమస్యలను తరచుగా ఎదుర్కొంటూ ఉంటారు. కొంతమందికి ఎంత డబ్బులు ఉన్నా కూడా నయం చేయలేని జబ్బులు వారిని ఇబ్బంది పెడుతూనే ఉంటాయి. అలాగే ఇటీవల ఒక హీరోయిన్ తన దీర్ఘకాలిక వ్యాధి గురించి చెప్పుకుని ఎవరు తప్పుగా అర్థం చేసుకోవద్దని ఒక వివరణ అయితే ఇచ్చింది. ఇష్క్ విష్క్' 'ఢిల్లీ బెల్లీ' సినిమాలతో బాలీవుడ్ లో గుర్తింపు పొందిన నటి షెనాజ్ ట్రెజరీ తన వ్యాధి గురించి సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ 40 ఏళ్ల నటి ప్రోసోపాగ్నోసియా అనే వ్యాధితో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. అది ఎలాంటి వ్యాధి అంటే ఎవరైనా వ్యక్తిని కొత్తగా కలిసినప్పుడు ఆ తర్వాత మళ్లీ అతన్ని గుర్తుపట్టలేనంతగా ఉంటుంది అని కొన్నిసార్లు తరచుగా కలిసే వ్యక్తిని కూడా చాలా ఈజీగా మర్చిపోతూ ఉంటాను అని ఈ బ్యూటీ తెలియజేసింది. ఇక ఈ వ్యాధి కారణంగా మనుషులను చాలాసార్లు గుర్తుపట్టలేని సమయంలో ఎదుటివారు తనకు పొగరు అని అనుకున్నారు అని కొన్నిసార్లు అయితే మొహం మీదే ఆ విషయాన్ని కూడా చెప్పినట్లుగా తెలియజేసింది. కానీ నా పరిస్థితి గురించి వారికి వివరణ ఇచ్చేవరకు అర్థమయ్యేది కాదని ఈ విషయంలో కొన్నిసార్లు నేను మానసికంగా ఆందోళన కూడా చెందానని షెనాజ్ ట్రెజరీ పేర్కొంది. మొదట నేను ఇలా ఎందుకు జరుగుతుంది అని వైద్యులను అడిగినప్పుడు కొన్ని పరీక్షలు చేసిన అనంతరం వ్యాధి గురించి బయటపడినట్లుగా ఈ బ్యూటీ తెలియజేసింది. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధి కొంతమంది ముఖాలను గుర్తుపట్టలేని విధంగా చేస్తుందని అయితే వారి హెయిర్ స్టైల్ చూసి గుర్తు పట్టే విధంగా మాత్రం అవకాశం ఉంటుంది అని వివరణ ఇచ్చింది. అయితే నెక్స్ట్ టైం వచ్చినప్పుడు ఆ వ్యక్తి తన హెయిర్ స్టైల్ మార్చుకుంటే మాత్రం మళ్ళీ మర్చిపోతాను అని కూడా షెనాజ్ ట్రెజరీ తెలియజేసింది.

# స్విమ్మింగ్ లో షామా సోయగాలు



దాదాపుగా పాతిక సంవత్సరాల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్ గా చేసిన ప్రయత్నాలు విఫలం అవ్వడం తో బుల్లితెరపై కూడా తన అదృష్టం ను పరీక్షించుకుంది. 2003 సంవత్సరంలో యే మేరీ లైఫ్ హై తో సోనీ టీవీ ద్వారా బుల్లి తెర ప్రేక్షకులకు చేరువ అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని దక్కించుకున్నాడు. సోనీ టీవీలో ప్రసారం అయిన ఎన్నో షోలు మరియు సీరియల్స్ లో మెప్పించిన ముద్దుగుమ్మ షామా సికిందర్ ఆకట్టుకునే అందం తో పాటు నటన విషయంలో కూడా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. నటిగానే కాకుండా మోడల్ గా కూడా సుధీర్ఘమైన కెరీర్ ను కొనసాగించిన ఈ అమ్మడు ముందు ముందు మరింతగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. నాలుగు పదుల వయసులో పడ్డా కూడా షామా సికిందర్ అందాల ఆరబోత ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈమధ్య కాలంలో ఈ అమ్మడి సోషల్ మీడియా ఫోటోలు కుర్రకారులో సైతం హీట్ ను పెంచుతున్నారు. పాతికేళ్ల ముద్దుగుమ్మకు ఏమాత్రం తగ్గకుండా కళ్లు పెద్దవి చేసి మరీ చూసే విధంగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా స్విమ్మింగ్ పూల్ లో పింక్ బికినీ లో క్లీవేజ్ షో చేస్తూ మతులు పోగొట్టే విధంగా అందాల ప్రదర్శణ చేసిన ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా రోజులుగా ఈ అమ్మడి హాట్ ఫోటోలు రెగ్యులర్ గా సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com